మాస్టరు, ఇంగ్లీషు బలవంతాన మాట్లాడుతూ.

'నా దగ్గర కాణీ లేదు. నా సామానంతా ఎత్తుకుపోయినారు. టిక్కెట్టుకూడా పోయింది' అని శాస్త్రి బీదయపులు అరిచాడు.

స్టేషనుమాస్టరే తన జేబులోనుంచి ఒక అణా తీసి పాలిచ్చిన మనిషి కిచ్చాడు.

4

శాస్త్రి కాశీ చేరే సమయానికి రెండయింది తనకూ పెళ్ళానికీ పిల్లలకూ ఆకలి దహించుకు పోతున్నాయి. పిల్ల పోరుపెట్టి ఏడుస్తున్నది. ఎప్పుడో తొమ్మిదిన్నరకు తాగిన పాలు. అయితే నేం? తెలుగు మాట్లాడే పండా ఒకడు రైల్లో తగిలాడు. తన వెంట వస్తే అన్ని ఏర్పాట్లూ చేయిస్తానన్నాడు. చేశాడుకూడాను. ఆ రోజు సాయంకాలం మూడింటికి అర్జంటు టెలిగ్రామిస్తే మర్నాడు పదింటికల్లా రెండు వందల రూపాయలు వచ్చేశాయి. కష్టాలు ఎల్లకాలమూ ఉంటాయా – అవతల ఇంత ఉన్నవాళ్ళకి?

మరికొన్నాళ్ళకి మనుషులు తోస్తేగాని

మన రైలుబళ్లు కదలవు

# ఇవి రైలుబళ్లా, రెండెడ్ల బళ్లా?

"రైలు గబ్బిలం"

ఏ దుర్ముహూర్తాన సూళ్ళూరుపేట ప్రమాదం జరిగిందో కాని, నాటినుండి నేటివరకూ ఒక్క రైలుబండైనా సరియైన వేళకు వచ్చిన పాపాన పోలేదు. ఇరుపక్కలా ఉన్న రైల్వేల బళ్లు సకాలానికే ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే సరిహద్దుకు వచ్చినా, ఈగాలి తగిలేసరికి ఒకవిధమైన మైకం కలిగి, మందంగా ప్రయాణం సాగిస్తున్నాయి. ఒకొక్కప్పుడు తమ ప్రయాణం మాట మరచి పోతూంటూ అన్నంతసేపు ఆగడంకూడా కద్దు. అలాంటి సమయంలో, ఆబండి అక్కడ ఆగి ఉందని, దాన్ని మళ్ళీ ముందు స్టేషనుకు పోగనంపాలన్న విషయం ఎవరికీ జ్ఞాపకం లేదేమో నని అనుమానం కలగకమానదు.

కొన్ని ఘట్టాలలో, సూర్యం సాక్షిగా ఉన్నా రైలుబండి రాకపోకలు తెల్లారితే వాటితో లావాదేవీలుపడే స్టేషను మాస్టరు, గార్డులకే తెలియదు పాపం! ఆ విషయం వారే ఒప్పుకుంటారు.

ఈ మందగమనం, ఉత్తరాయణాని కొకసారి దక్షిణాయనానికి కొకసారి, పెద్ద తరగతుల్లో ప్రయాణంచేసే అపురూప వ్యక్తులకుమాత్రం మంచి అనుకూలంగా ఉంటుంది. పంకా కింద పరుపులమీద కూర్చుని ఏ నవలో, ఏ పత్రికో చదువుతూ ఘన, ద్రవ, వాయు పదార్థాలను స్వీకరిస్తూ, బండిఅంతా ఏమైపోయినా, ఆ అవసరం తనదేకదానన్న ధీమాతో, ప్రతీ స్టేషనులోని వింతలను చూస్తూంటే కాలక్షేపంగానే ఉంటుంది. అందుకుతోడు అర్థాంగి ఇత్యాదులైన ఆప్తపరివారం పక్కనే ఉంటే ఇక కావలసిన దేముంది?

కాని ఉదర నిమిత్తం తెల్లవారితే రైలెక్కితేనే కాని బ్రతుకు తెల్లవారని వారికి ఈ రైలు దిగి, మరొక రైలు ఎక్కవలసిన వారికి, ఈ ఆలస్యం కేవలం విషప్రాయమే. కాని వారికి కూడా సంతుష్టి కలిగించే విషయంకూడా లేకపోలేదు. ఎంత ఆలస్యమైనా వస్తున్నాయికాని, అసలు రావడం మానెయ్యలేదుగా!

రైలుబండిలో ప్రయాణం సాగిస్తూ ఆలస్యమైనందుకు నిర్ఘాంతులైన వాళ్లు బళ్లను, వాటి మందగమనానికి కారణభూతులైన వ్యక్తులను అటూ ఇటూ ఏడు తరాలవరకూ దీవించే వారే కాని ఈ జాప్యానికి అసలు కీలక మేదో తెలుసుకుందామని లేకపోవడం శోచనీయం. అసలు మన సోదరులకు కాలమానంతో నిమిత్తం లేదేమో!

ఈ మందయానంలో ఆమందానందాన్ని అనుభవించే శక్తి కల వ్యక్తులు కూడా కొందరున్నారు. వారు రైలెక్కితే నిద్రపోవడం తప్ప మరో పనిలేనట్లు బండి ఎక్కగానే ఇరుగు